సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన




సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి, బసిరెడ్డిపల్లిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

గాండ్లపెంట: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కటారుపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని గొల్లపల్లి, కటారుపల్లి గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, పూలమాలలు వేసి హారతులు పట్టి ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం ఆయన ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందాయా అంటూ లబ్ధిదారులతో ఆరా తీశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కొంత మంది పక్కా గృహం, పింఛన్‌లు మంజూరు చేయాలని కోరగా అక్కడే ఉన్న వీఆర్వో, హౌసింగ్ ఏఈ, సచివాలయ సిబ్బందితో మాట్లాడి అర్హులైన వారికి మంజూరు చేయాలని ఆదేశించారు. సీసీరోడ్డు వేయాలని, దేవలం వీధిలోని కుటుంబాలకు నీరు సరఫరా కాలేదని తెలపగా గ్రామ సర్పంచ్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హమీద్‌బాషా, ఎంపీడీఓ యాదవేంద్ర, ఏపీఎం శారద, హౌసింగ్ ఏఈ చంద్రారెడ్డి, జేఈ కిరణ్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ గంగోజమ్మ, వైస్ ఎంపీపీ గంగోజమ్మ, ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి స్థానిక నాయకులు క్రిష్టారెడ్డి, ఉత్తన్న, హరిప్రసాద్‌రెడ్డి, రామక్రిష్ణ, వేమయ్య, ఇక్బాల్, ఉప సర్పంచ్ సైదు, నాని, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కర రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీంద్రా నాయక్, సర్పంచ్‌లు నాగభూషణంరెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్

నల్లమాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. నల్లమాడ మండలం వంకరకుంట గ్రామ సచివాలయం పరిధిలోని బసిరెడ్డిపల్లి, సానేవారిపల్లి గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. ఎమ్మెల్యే గడప గడపకూ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆ కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చే ఉద్దేశంతో రాష్ట్రంలో ఒకే విడతలో 30 లక్షల పక్కా గృహాలు మంజూరు చేశారన్నారు. నియోజకవర్గంలో 25 వేల పక్కాగృహాలు మంజూరు చేశామని, ఇల్లు లేని ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కోరారు. ఉపాధి హామీ పథకాన్ని కూలీలతో పాటు చిన్న, సన్నకారు రైతులు సద్వినియోగం చేసుకొని పండ్లతోటలు విరివిగా పెంచాలన్నారు. వంకరకుంట, బసిరెడ్డిపల్లి, సానేవారిపల్లి గ్రామాల సమీపంగా నిర్మించే గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేతో ఈ ప్రాంతంలో భూముల ధరలు భారీగా పెరగడమే గాక ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ప్రభుత్వ పక్కా గృహం నిర్మించుకుంటున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేను ఆహ్వానించి దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో వంకరకుంట సర్పంచ్ కుళ్లాయప్ప, ఎంపీటీసీ సుగుణమ్మ, మండల వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు ఏ. గంగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, అరవిందరెడ్డి, ఓబిరెడ్డి, అంజినాయక్, రాజారెడ్డి, కేశవ, పాపిరెడ్డి, రమణారెడ్డి, చిన్నపరెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

టీచర్లకు శిక్షణ తరగతులు



తరగతులకు హాజరైన ఉపాధ్యాయులు

కదిరి అర్బన్: కదిరి డివిజన్ పరిధిలోని స్కూల్ అసిస్టెంట్లకు సోమవారం అనంతపురం జిల్లాలోని ఎస్‌ఆర్‌ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించారు. డిజిటల్ విద్య బోధనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, బాస్కర్, కిరణ్‌కుమార్‌నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న సుప్రియ

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని రావుల చెరువు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ రూ.25 వేల ను విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తాన్ని ఎమ్మెల్యే నివాసంలో ఆమె గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా సీసీ రోడ్ల నిర్మాణం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని సుందరయ్య నగర్‌లో సీసీరోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు రూ.30 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్ కోటిరెడ్డి బాలిరెడ్డి పరిశీలించారు. ఇప్పటికే రేగాటిపల్లి రైల్వే గేట్ వద్ద ప్రధాన రహదారి చాలా అధ్వానంగా ఉండటంతో తారురోడ్డు వేయించారు. మట్టి రోడ్లతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేయాలి

ఎన్పీకుంట: మండలంలో అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జి.రమణ సోమవారం తహసీల్దార్ నరేంద్రకుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు మూడు ఎకరాల చొప్పున పట్టాలు మంజూరు చేయాలన్నారు. మండలంలో సోలార్ పార్కు ఏర్పాటు చేసే సమయంలో భూములు కోల్పోయిన ఎక్కువ మంది రైతులకు పట్టాలు లేక తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రైతు సంఘం కమిటీ సభ్యులు సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన సాదత్



కదిరి అర్బన్: వైఎస్సార్ జిల్లా కడపలో సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కదిరికి చెందిన మైనార్టీ నాయకుడు సాదత్ అలీఖాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా మైనార్టీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

17న 'చలో విజయవాడ'

ప్రశాంతినిలయం: తమ సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో ఈనెల 17 కోఆపరేటివ్ ఉద్యోగులు చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కోఆరేటివ్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఈఎస్ వెంకటేష్, అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు. సోమవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్ ఆవరణలో వారు మాట్లాడారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ హరికృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ గుడిసెలు తొలగించాలి



తహసీల్దార్ నటరాజ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న పట్టాదారులు

కదిరి అర్బన్: కదిరి గ్రామ పొలం సర్వే నంబర్ 1738, 1ఏ1లో 2016లో పట్టాలు పొందిన తమ స్థలాల్లో సీపీఐ కదిరి నియోజకవర్గ కార్యదర్శి కదిరెప్ప అక్రమంగా వేయించిన గుడిసెలు తొలగించాలని పలువురు కోరారు. సోమవారం స్పందనలో తహసీల్దార్ నటరాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ సుమారు 20 మందికి 2016లో పట్టాలు మంజూరు చేశారని పేర్కొన్నారు.కదిరెప్ప అమాయకులను ఉసిగొల్పి గుడిసెలు వేయించాడని పేర్కొన్నారు. శివ కళ్యాణి, నారాయణమ్మ, హేమవతిబాయ్, మంగమ్మ, కోమల తదితరులు ఉన్నారు.

అవినాష్ గుప్తాను శిక్షించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న చేనేత వ్యాపారులు

ధర్మవరం: ధర్మవరం చేనేత వ్యాపారులు గిర్రాజు శశి, కోటం ఆనంద్‌పై దాడికి నిరసనగా చేనేత వ్యాపారులు సోమవారం స్వచ్ఛందంగా పట్టణంలో దుకాణాలు మూసి వేసి ర్యాలీ నిర్వహించారు. దాడికి పాల్పడిన విజయవాడకు చెందిన ఆలయ శిల్క్స్ యజమాని అవినాష్ గుప్తను కఠినంగా శిక్షించాలని కోరారు. ఆర్డీఓ తిప్పేనాయక్, డీఎస్పీ శ్రీనివాసులుకు వినతిపత్రాలు అందించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గిర్రాజు నగేష్, చేనేత నాయకులు గద్దం శ్రీనివాసులు, దాసరి లక్ష్మీనారాయణ, చేనేత వ్యాపారులు గిర్రాజు రవి, పోలా వెంకటనారాయణ, కాచర్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే ముస్లింలకు న్యాయం



ఓబులరెడ్డిపల్లిలో కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

తలుపుల: ముస్లింలకు వైఎస్సార్ సీపీతోనే న్యాయం జరుగుతుందని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మొగల్ నూరుల్లా తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో సోమవారం 'హర్ దిల్ మే వైఎస్సార్.. హం సబ్ జగన్‌కే సాత్' కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం సీఎం జగన్ అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బాషాఖాన్ ఏ హసన్, మహబూబ్, బాబా, ముజాహిద్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: నల్లమాడ మండలం వేళ్లమద్ది గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. టీడీపీ సీనియర్ నాయకులు గోవింద రెడ్డి, బీ.తిరుపాలప్ప, బీ.కిష్టప్ప, వరలక్ష్మి, వారి కుటుంబ సభ్యులు, అనుచరులు వైఎస్సార్ సీపీలో చేరారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చేస్తున్న కృషికి ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

నల్లమాడ: ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని సానేవారిపల్లిలో కాంట్రాక్ట్ ఉద్యోగులు కలిసి దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. కేక్ కట్ చేసి బెద్ద ముక్కలు తినిపించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపామన్నారు. సర్పంచ్‌లు కుళ్లాయప్ప, రజనీకాంత్‌రెడ్డి, నాయకురాలు జోష్నారాణి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల ఏర్పాటు



కడప రాజా



గంగిరెడ్డి



శివప్రసాద్



నాగిరెడ్డి



ధనుంజయ్‌రెడ్డి

పుట్టపర్తి: పార్టీ బలోపేతం కోసం వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాలను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఏర్పాటు చేశారు. పుట్టపర్తి పట్టణ ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడిగా కడపరాజా, లీగల్ సెల్ అధ్యక్షుడిగా కత్తి గంగిరెడ్డి, సేవాదళ్ విభాగం అధ్యక్షుడిగా శివప్రసాద్, ట్రేడ్ యూనియన్ పట్టణ అధ్యక్షుడిగా నాగిరెడ్డి, గ్రీవెన్సు సెల్ అధ్యక్షుడిగా ధనుంజయ్‌రెడ్డిని నియమించినట్లు పార్టీ కార్యాలయం వెల్లడించింది. వీరితో పాటు ప్రతి కమిటీలో ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు మొత్తం 20 నుంచి 28 మంది ఉంటారని పేర్కొంది.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పుట్టపర్తి అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు కోరారు. సోమవారం పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండు నుంచి కలెక్టర్ కార్యాలయం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు మాబున్నీషా, ప్రధాన కార్యదర్శి శ్రీదేవి మాట్లాడారు. ఇచ్చిన మాటను సీఎం వైఎస్ జగన్ నిలుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌పై చర్యలు తీసుకోవాలి



ఫిర్యాదు చేస్తున్న గ్రామ వలంటీర్లు, నాయకులు

కనగానపల్లి: వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వలంటీర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వలంటీర్లు సోమవారం ఫిర్యాదు చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వలంటీర్ల వ్యవస్థపై నీచంగా మాట్లాడిన పవన్ కళ్యాణ్‌పై కేసు నమోదు చేయాలని వలంటీర్లు పోతలయ్య, కుళ్లాయప్ప, బాబు పోలీసులను కోరారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్ పాపన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణ, రమేష్, రామచంద్రా, పలువురు వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా 11 సేవలు



లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేస్తున్న సర్పంచులు

ధర్మవరం రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలను అందిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి చాంద్ బాషా అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. లబ్ధిదారులకు పలు రకాల ధ్రువ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ ఓబిరెడ్డి, ఈఓఆర్‌డీ మమతాదేవి, సచివాలయ కన్వీనర్ పోతుకుంట శ్రీనివాసరెడ్డి, సర్పంచులు నాగానందరెడ్డి, బాబయ్య, ముత్యాల నాయుడు, ఎంపీటీసీ లక్ష్మినారాయణ, ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పంపిణీ

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని న్యూ హరిజనవాడ, మశానం పేట, మదనపల్లి రోడ్డు, బైపాస్ రోడ్డు వార్డు సచివాలయంలో 'జగనన్న సురక్ష' క్యాంపు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీవారిబాబు, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మండల పరిధిలోని కేఎన్‌పాళెం గ్రామంలో ఎంపీడీఓ అంజనప్ప ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 11 రకాల ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

తనకల్లు: అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎంపీడీఓ పూల నరసింహులు, తహసీల్దార్ శోభ సువర్ణమ్మ అన్నారు. మండల పరిధిలోని బాలసముద్రంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో డీటీ మధునాయక్, కో-ఆప్షన్ సభ్యుడు కొండకమర్ల రహంతుల్లా, అగ్రీ బోర్డు చైర్మన్ కొండా మల్లికార్జున, ఈఓఆర్డీ ఆనందయ్య తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో సమస్యల పరిష్కారం

బత్తలపల్లి: 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని డీఎస్‌ఓ వంశీకృష్ణారెడ్డి, తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీఓ సౌజన్యకుమారి, సర్పంచు చెడిపోతుల గోపీనాథ్, ఎంపీటీసీ సభ్యురాలు ముష్టూరు రేణుకారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఈదుల ముష్టూరు గ్రామ సచివాలయం ఆవరణంలో నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 1,116 మందికి ఉచితంగా వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి, సుధాకరరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కునుకుంట్లలో..

తాడిమర్రి: కునుకుంట్లలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మీ తెలిపారు. డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు.

వేరుశనగ పంట పొలాల పరిశీలన

ఎన్పీకుంట: మండలంలోని పి కొత్తపల్లి, పెడబల్లి ఆర్బీకే పరిధిలో వేరుశనగ సాగు చేసిన రైతుల పొలాలను మండల వ్యవసాయశాఖ అధికారి లోకేశ్వరరెడ్డి సోమవారం పరిశీలించారు. కాండం తొలుచు పురుగులను గుర్తించారు. నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ఎకరాకు 4 కిలోల చొప్పున ఫోరెట్ గుళికలు చల్లి తవ్వకం జరపాలని తెలిపారు. 10 కేజీల బెల్లం, 5 కేజీల తవుడు, లీటర్ క్లోరోపైరిఫాస్‌తో విషపు ఎర తయారు చేసి సాయంత్రం వేళల్లో ఉండలుగా చేసి చల్లాలని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నివాళి

అమడగూరు: మండల పరిధిలోని జైకులకొత్తపల్లి ఎంపీటీసీ నాగరాజు తల్లి నాగలక్ష్మమ్మ (86) మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోమవారం నాగలక్ష్మమ్మ మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని ఎంపీటీసీ నాగరాజుకు సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్ రెడ్డి, సర్పంచ్ నరసమ్మ, సొసైటీ అధ్యక్షుడు బొట్టు స్వామి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప తదితరులున్నారు.

పౌష్టికాహారంతో వ్యాధులు దూరం



గర్భిణులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

ఓడీ చెరువు: పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే కడుపులోని బిడ్డ ఎదుగుదలకు దోహదపడుతుందని డాక్టర్ కమల్ రోహిత్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులకు డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. 43 మంది గర్భిణులకు బీపీ, షుగర్, రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. 13 మంది గర్భిణులు హైరిస్క్‌గా గుర్తించి స్కానింగ్ కోసం సిఫార్సు చేశారు. అనంతరం జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇచ్చారు. గర్భిణులకు రోటరీ క్లబ్ ప్రతినిధులు పృథ్వీ, రంజిత్ రాజు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఎన్పీకుంట: గర్భిణులు సమతుల పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే వ్యాధులు దరి చేరవని, ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారిణి డాక్టర్ షేక్ ఆసియా అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకంలో భాగంగా సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 45 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 12 మందిని హైరిస్క్ కేసులుగా గుర్తించామని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎస్ శాంతమ్మ, సీహెచ్‌ఓ నాగలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ కె.మహేశ్వరరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ నాగప్రభ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు

తలుపుల: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు మున్వర్ బాష, సల్మా సోమవారం గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత గల 18 మందికి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు వేశారు. 17 మందిని ఉచిత అల్ట్రా సౌండ్ స్కానింగ్ కోసం కదిరికి పంపారు.

సురక్ష ప్రసవాలపై అవగాహన

ధర్మవరం రూరల్: గర్భిణులు ప్రసవాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని దర్శనమల పీహెచ్‌సీ వైద్యురాలు వి. పుష్పలత గర్భిణులకు సూచించారు. సోమవారం దర్శనమల పీహెచ్‌సీలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. హైరిస్క్ గర్భిణులకు మాదన్న ట్రస్టు సహకారంతో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గర్భిణులకు వైద్యురాలు పుష్పలత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ కళావతి, వైద్యారోగ్య సిబ్బంది, ట్రస్టు సభ్యులు చంద్రమోహన్, బాలాజీ, శేషరాజు, నరసింహా, చంద్ర, సుబ్బరాయుడు, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

13న రజకుల మహాసభ

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని సాయిరామంలో ఈనెల 13న ఉదయం 10 గంటలకు రజకుల మహాసభ నిర్వహిస్తున్నట్లు రజకసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివప్ప పేర్కొన్నారు. సోమవారం సాయిఆరామంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులు ఆర్థికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. రజకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, 50 సంవత్సరాలు నిండిన రజకులకు పింఛన్ మంజూరు చేయాలని, పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు వారికి 3 ఎకరాలు భూమి కేటాయించాలని కోరారు. రజకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, దోబీ ఘాట్‌లకు, లాండ్రీ షాపులకు ఉచిత కరెంట్ ఇవ్వాలనే డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి అంజనేయులు, జిల్లా అధక్షులు నారాయణప్ప, చంద్రశేఖర్, నాయకులు మనోహర్, సత్యమన్న, ఆదినారాయణ, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం పెంచాలి

కనగానపల్లి: రైతు భరోసా కింద ప్రభుత్వం రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని మరింత పెంచాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కనగానపల్లిలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మహదేవ, బాలరాజు, గోవిందు రైతు సమస్యలపై తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు.

టిప్పరు ఢీకొని ఇద్దరికి గాయాలు

ముదిగుబ్బ: గరుగుతండా వద్ద సోమవారం ఎదురుగా వస్తున్న టిప్పరును ద్విచక్ర వాహనం ఢీకొంది. అజయ్, నాగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. నరేష్ స్వల్పంగా గాయపడ్డాడు. 108 వాహనంలో బత్తలపల్లి ఆర్డీటీకి తరలించారు.

పవన్ కళ్యాణ్‌పై పోలీసులకు ఫిర్యాదు

రామగిరి: జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వలంటీర్లపై అనుచిత వాఖ్యలు చేయడంతో సోమవారం రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుద్యోగులకు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రతి 50 కుటుంబాలకూ ఓ వలంటీర్‌ను నియమించిందన్నారు. పింఛన్‌తోపాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు వర్తింపజేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. అంతకుముందు రామగిరి సచివాలయం నుంచి వారు ర్యాలీగా వెళ్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జనార్దన్ నాయుడుకు వినతిపత్రం అందించారు.

అక్రమార్కులపై చర్యలు చేపట్టండి

రామగిరి: అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ధర్మవరం డీఎస్పీ టి.శ్రీనివాసులు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులు పరిశీలించారు. అనంతరం ఈప్రాంతం కర్ణాటక సరిహద్దులో ఉండడంతో అక్రమంగా తరలిస్తున్న మద్యం, ఇసుక వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ప్రాంతంలో పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని, అక్రమంగా ఎవరైనా మద్యం, ఇసుక తరలించినా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ జనార్దన్‌నాయుడు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడిగా గౌని సంజీవరెడ్డి

కనగానపల్లి: బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడిగా కేఎన్ పాళ్యంకు చెందిన గౌని సంజీవరెడ్డిని నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్ర భాస్కరరెడ్డి తెలిపారు.